కలెక్టర్ మరియు జిల్లా మేజిస్ట్రేట్ వారి కార్యాలయము, ప్రకాశం జిల్లా

ఉమ్మడి ప్రకాశం జిల్లా లోని వివిధ శాఖలలో విభిన్న ప్రతిభావంతులకు (దివ్యాంగులకు) కేటాయించబడిన వివిధ ఉద్యోగాల నియామకపు ప్రకటన 2025-26

**ఆర్.సి.నెం. A/SRD / 144/ 2025**

**నోటిఫికేషన్ నెం. 1/2025-26** **తేది. 16- 03-2026.**

ఉమ్మడి ప్రకాశం జిల్లా లోని వివిధ శాఖలలో బ్యాక్ లాగ్ ఉద్యోగ నియామకం గురించి ఉమ్మడి ప్రకాశం జిల్లాకు చెందిన అర్హులైన నిరుద్యోగ విభిన్న ప్రతిభావంతుల (దివ్యాంగుల) నుండి ఈ క్రింద తెలిపిన వివిధ కేటగిరీలకు రిజర్వ్ చేయబడిన 42 బ్యాక్ లాగ్ పోస్టులకై దరఖాస్తులు ఆహ్వానించడమైనది. చివరి తేది : 8.04.2026 సాయంత్రం 5-00 గం.ల వరకు. దరఖాస్తు చేసే నాటికి అభ్యర్ధి వయస్సు 18 సంవత్సరముల పైబడి తేది: 01-07-2026 నాటికి 52 (42 +10) సంవత్సరములు దాటి ఉండరాదు. (G.O.Ms. No.: 109, Dt: 08-10-2025 of the General Administration (SER.A) Dept and G.O.Ms.No.19, Dt: 02-08-2021 of the Department for Women, Children, Differently Abled and Senior Citizens (Prog.II).

ఈ క్రింది ప్రకటించిన ఖాళీలు అన్నియు పూర్తిగా ఉమ్మడి ప్రకాశం జిల్లా స్థానికత కలిగిన వారికి మాత్రమే ఇవ్వబడును.

**జిల్లా లోని ఖాళీల వివరములు:-**

| క్ర. సం. | పోస్టు పేరు | దివ్యాంగ కేటగిరి వారీగా ఉద్యోగ ఖాళీల సంఖ్య (సుమారుగా) | | | | | కావలసిన విద్యార్హతలు / ఎంపిక విధానము |
|---|---|---|---|---|---|---|---|
| | | అంధులు | బధిరులు | శారీరక వైకల్యము కలిగిన వారు | ఆటిజం, మేధో వైకల్యం, నిర్దిష్ట అభ్యాస వైకల్యం, మానసిక అనారోగ్యం మరియు బహుళ వైకల్యాలు | మొత్తము | |
| **అ) గ్రూపు – 4 (డి.యస్.సి) (అ)** | | | | | | | |
| 1. | జూనియర్ అసిస్టెంట్ (జూనియర్ ఆఫీస్ అసిస్టెంట్) | 2 (జనరల్) | -- | -- | -- | 2 (జనరల్) | భారతదేశ ప్రభుత్వము చే గుర్తించబడిన ఏదైనా విశ్వవిద్యాలయమునుండి డిగ్రీ ఉత్తీర్ణులై ఉండవలెను మరియు కంప్యూటర్ ఆటోమేషన్ పరిజ్ఞానము కలిగి వుండవలెను. |
| 2. | టైపిస్ట్ (జూనియర్ ఆఫీస్ అసిస్టెంట్) | 4 (జనరల్) | 2 (జనరల్) | 2 (జనరల్) | - | 8 (జనరల్) | భారతదేశ ప్రభుత్వము చే గుర్తించబడిన ఏదైనా విశ్వవిద్యాలయమునుండి డిగ్రీ ఉత్తీర్ణులై ఉండవలెను మరియు కంప్యూటర్ ఆటోమేషన్ పరిజ్ఞానము కలిగి వుండవలెను. (G.O.Ms.No. 26, Dated.12.03.2024 of the General Administration (SER.B) Department) |

| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| 3. | యం.పి.హెచ్.ఏ ( ఫిమేల్) | 1 (స్త్రీ) | -- | - | - | 1 (స్త్రీ) | ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులై అయివుండాలి ఉండాలి మరియు 2 సంవత్సరాల ఎం.పి.హెచ్.ఏ (MPHA) కోర్సును పూర్తి చేసి, ఆంధ్రప్రదేశ్ పారా మెడికల్ బోర్డులో నమోదు (రిజిస్ట్రేషన్) చేయబడినవారై ఉండాలి. |
| 4. | ఏ.యన్.యం (గ్రేడ్-III) | -- | 1 (స్త్రీ) | -- | -- | 1 (స్త్రీ) | i) 18/24 నెలల ఎం.పి.హెచ్.ఏ (MPHA-F) కోర్సును పూర్తి చేసి ఉండాలి మరియు ఆంధ్రప్రదేశ్ ఆక్సిలరీ నర్స్ & మిడ్‌వైఫరీ మరియు హెల్త్ విజిటర్స్ కౌన్సిల్‌లో నమోదు (రిజిస్ట్రేషన్) అయి ఉండాలి. (లేదా) ii). రెండు సంవత్సరాల ఇంటర్మీడియట్ వొకేషనల్ మల్టీ పర్పస్ హెల్త్ వర్కర్ (మహిళ) కోర్సును పూర్తి చేసి ఉండాలి మరియు ఆంధ్రప్రదేశ్ పారా మెడికల్ బోర్డులో నమోదు (రిజిస్ట్రేషన్) అయి ఉండాలి. |
| | **మొత్తం** | **7** | **3** | **2** | | **12** | |
| | **గ్రూపు – 4 మినహా (ఓ.డి.యస్.సి)- క్లాస్- IV** | | | | | | |
| 1. | ఫిషర్ మెన్ | 1 (జనరల్) | | | | 1 (జనరల్) | 7వ తరగతి ఉత్తీర్ణులై అయివుండాలి మరియు ఇండస్ట్రియల్ ఫిషర్ మెన్ ట్రైనింగ్ కోర్స్ సర్టిఫికేట్ కలిగి ఉండవలెను |
| 2. | ఆఫీస్ సబార్డినేట్ | 4 (జనరల్) | 3 (జనరల్) | 2 (జనరల్) | 4 (జనరల్) | 13 (జనరల్) | 7 వ తరగతి ఉత్తీర్ణత |
| 3. | మెసెంజర్ | -- | - | - | 1 (జనరల్) | 1 (జనరల్) | 7 వ తరగతి ఉత్తీర్ణత |
| 4. | సానిటరీ మేస్త్రి | 1 (జనరల్) | - | - | -- | 1 (జనరల్) | 7 వ తరగతి ఉత్తీర్ణత |
| 5. | హెల్పర్ | - | 1 (జనరల్) | - | - | 1 (జనరల్) | 7 వ తరగతి ఉత్తీర్ణత |
| 6. | వాచ్ మెన్ | 6 (జనరల్) | 2 (జనరల్) | - | 2 (జనరల్) | 10 (జనరల్) | 5 వ తరగతి ఉత్తీర్ణత |
| 7. | స్వీపర్ | 1 (జనరల్) | - | - | - | 1 (జనరల్) | స్థానిక భాషలు చదువుట మరియు వ్రాయుట వచ్చి వుండవలెను |
| 8. | పి.హెచ్. వర్కర్ | 1 (జనరల్) | 1 (జనరల్) | - | | 2 (జనరల్) | స్థానిక భాషలు చదువుట మరియు వ్రాయుట వచ్చి వుండవలెను |
| | **మొత్తం** | **14** | **7** | **2** | **7** | **30** | |

ముఖ్యమైన సూచనలు:-

1) దరఖాస్తు చేసే నాటికి అభ్యర్థి యొక్క వయస్సు 18 సంవత్సరములు పైబడి తేది: 01.07.2026 నాటికి 52 (42+10) సంవత్సరములు దాటి ఉండరాదు.
2) దృష్టిలోపం, శారీరక (చలన), మరియు ఆటిజం, మేధో వైకల్యం, నిర్దిష్ట అభ్యాస వైకల్యం, మానసిక అనారోగ్యం మరియు బహుళ వైకల్యాలు గల వారైతే వైకల్య శాతం కనీసం 40 శాతం ఉండవలెను. బధిరుల విషయంలో దివ్యాంగుల హక్కుల చట్టం 2016 ప్రకారం రెండు చెవులలో స్పీచ్ ఫ్రీక్వెన్సీ లో 70 db వినికిడి లోపం ఉన్న వ్యక్తులు మరియు వినికిడి కష్టమ్ అనగా రెండు చెవులలో స్పీచ్ ఫ్రీక్వెన్సీ 60 db నుండి 70 db వినికిడి లోపం ఉన్న వ్యక్తులు.
3) ధరఖాస్తుతో పాటు 1) పుట్టిన తేది ధ్రువపత్రము, 2) రీవెరిఫికేషన్ సదరం సర్టిఫికేట్ అది లేని యెడల ప్రస్తుతం ఉన్న సదరం వైద్య ధ్రువీకరణ పత్రము, 3) విద్యార్హతల ధ్రువీకరణ పత్రములు, 4) ఎంప్లాయిమెంట్ కార్డ్, 5) 1వ తరగతి నుండి 10 వ తరగతి వరకు స్టడీ సర్టిఫికెట్లు, 6) కుల ధ్రువీకరణ పత్రం, 7) స్థిర నివాస ధ్రువీకరణ పత్రము, 8) రేషన్ కార్డ్, 9) ఆధార్ కార్డ్ జత పరచవలెను. పాస్ పోర్ట్ సైజు ఫోటో ధరఖాస్తుకు అతికించవలెను. ధ్రువపత్రములు జత చేయబడని ధరఖాస్తులు తిరస్కరించబడును.
4) **ఎంపిక విధానం: అ) గ్రూపు – 4 (డి.యస్.సి)** నందు చూపిన పోస్టులకు సంబంధిత విద్యార్హత లో సాధించిన మార్కుల మెరిట్ ఆధారంగా ఎంపిక చేయబడును మరియు క్రమ సంఖ్య. (1) మరియు (2) పోస్టులకు జిల్లా కలెక్టర్ వారిచే నిర్వహించు Proficiency Test in office automation with usage of Computers and Associates software ఉత్తీర్ణత సాధించవలెను. అభ్యర్థులకు మెరిట్ సమానంగా వచ్చిన చో అధిక అంగవైకల్యం గల అభ్యర్థులకు ఎంపిక లో ప్రాధాన్యత కల్పించబడును.

   **ఆ) గ్రూపు – 4 మినహా (ఓ.డి.యస్.సి) క్లాస్-IV** నందు చూపిన పోస్టులకు అభ్యర్థుల వయస్సు, అంగవైకల్యం మరియు ఎంప్లాయిమెంట్ సీనియారిటీకి మార్కులు కేటాయిస్తూ మెరిట్ నిర్ణయించబడుతుంది.
5) కనీస విద్యార్హత/ సాంకేతిక విద్యార్హతలకు సంబంధించిన ఉత్తీర్ణత మార్కుల ధృవీకరణ పత్రములు తప్పని సరిగా జతపరచవలెను. అట్లు జత చేయబడని ధరఖాస్తులు తిరస్కరించబడును.
6) అభ్యర్థులు స్థానికతకు సంబంధించి 4వ తరగతి నుండి 10వ తరగతి వరకు చదివిన జిల్లాను స్థానిక జిల్లాగా పరిగణించబడును. ప్రత్యేక పాఠశాలల్లో చదివిన అంధులు మరియు బధిర అభ్యర్థులు స్థానికతకు సంబంధించి వారి యొక్క తల్లిదండ్రుల స్థిర నివాసమును (ధృవీకరణ పత్రం ద్వారా) అభ్యర్థుల యొక్క స్థానిక జిల్లా పరిగణించబడును. ఒక వేళ పాఠశాలల్లో చదవని పక్షంలో ఆ ఏడు సం. కాలానికి సంబంధించి తత్సంబంధిత తహాశీల్దార్ చే ధృవీకరణ పత్రము జతచేయాలి.
7) ప్రభుత్వము నియమించిన రాష్ట్ర స్థాయి అప్పిలేటు ట్రిబ్యునల్ / మెడికల్ బోర్డు వారు ధృవీకరించిన అంగవైకల్య శాతమును మాత్రమే పరిగణలోనికి తీసుకొని నియామకం చేయబడును.
8) అర్హత లేని మరియు అసంపూర్తి ధరఖాస్తులపై ఎటువంటి ఉత్తర ప్రత్యుత్తరములు జరుపబడవు.
9) ఏ పోస్టునకు ఎంపిక అయిన అభ్యర్థి అట్టి ఉద్యోగానికి సంబంధించిన విధులు తానే ఖచ్చితముగా నిర్వర్తించవలసి ఉంటుంది. విధి నిర్వహణలో వైకల్యము కారణము చూపి విధులు నిర్వహించలేను అనరాదు.

10) ఏ కారణం చేతనైన ప్రకటించిన అభ్యర్థి తిరస్కరణకు గురైతే మెరిట్ లిస్టు లోని తర్వాత అభ్యర్థిని పరిగణ లోనికి తీసుకొనబడును.

11) ఇది వరకే ప్రభుత్వ ఉద్యోగులైన అభ్యర్థులు ఈ ప్రకటనను అనుసరించి ధరఖాస్తు చేయదలచినచో సంబంధిత అధికారి అనుమతి పత్రము (NOC) తో మాత్రమే ధరఖాస్తు చేసుకొనవలెను. లేనియెడల ధరఖాస్తు తిరస్కరించబడును.

12) ఈ ప్రకటనలో చూపబడిన ఉద్యోగ ఖాళీల సంఖ్య సుమారుగా చూపబడింది. చూపబడిన ఖాళీల సంఖ్య పెరగవచ్చును లేదా తగ్గవచ్చును లేదా పూర్తిగా రద్దు చేయు అధికారము జిల్లా కలెక్టర్ వారికి కలదు.

13) పూర్తి చేయబడిన ధరఖాస్తులు సహాయ సంచాలకులు, విభిన్న ప్రతిభావంతులు, హిజ్రాలు మరియు వయో వృద్ధుల సంక్షేమ శాఖ కార్యాలయం, కలెక్టర్ వారి కార్యాలయ ప్రకాశం భవనం, ఒంగోలు గల సహాయ సంచాలకులు, విభిన్న ప్రతిభావంతులు, హిజ్రాలు & వయో వృద్ధుల సంక్షేమ శాఖ అను చిరునామాకు కార్యాలయపు పని దినములలో తేది.08-04- 2026 సాయంత్రం గం.5.00 లోపు స్వయంగా గాని లేదా పోస్టు ద్వారా గాని అందజేయవలెను. గడువు తేది తదుపరి అందిన ధరఖాస్తులు స్వీకరించబడవు.

14) కవరు మీద "విభిన్న ప్రతిభావంతుల బాక్ లాగ్ ఉద్యోగము పేరు ............................ కొరకు" అని వ్రాయవలెను. ప్రతి పోస్టునకు వేరు వేరుగా ధరఖాస్తు చేయవలెను.

15) ఉద్యోగ ప్రకటన, సూచనలు మరియు దరఖాస్తు నమూనా జిల్లా వెబ్ సైట్ https://prakasam.ap.gov.in/notice_category/recruitment/ ను సందర్శించ గలరు.

జిల్లా కలెక్టర్,
ప్రకాశం జిల్లా

16/3/26